ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 06, ఏప్రిల్ 2026 16 పేజీలు



## పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...

# బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనే ఆయనకు అర్పించే.. నిజమైన నివాళి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**ఖమ్మం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**
బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం

16వ పేజీలో...



# డిపాజిట్ డబ్బు.. జాడెక్కడ?

మండల పరిషత్తు సాక్షిగా అధికారుల అవినీతి...?

సర్పంచులతో సంతకాలు పెట్టించుకుని డబ్బు మింగేసిన అధికారులు.....

లక్షలరూపాయలు మటుమాయం చేసిన వైనం...

ఎన్నికలకు ఖర్చు పెట్టమంటూ బూటకపు మాటలు..

ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన దుస్థితి...

చోద్యం చూస్తున్న

## పంచాయతీల్లో జమగాని అభ్యర్థుల డిపాజిట్ డబ్బు

**చింతకాని, ప్రభాతవార్త**
సర్పంచ్ , వార్డు లలో పోటీ చేసిన అభ్యర్థుల డిపాజిట్ డబ్బులను అక్రమ మార్గం లో మటుమాయం చేసి యమ దర్జాగా చెలమణి అవుతున్న మండల పరిషత్ అధికారుల అవినీతి వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..స్థానిక సంస్థ ఎన్నికల్లో పల్లెల్లో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ లు పోటీ చేయాలంటే వారు ప్రభుత్వానికి పోటీ చేసే అభ్యర్థి యొక్క నూతన ఎస్ బి ఎకౌంటు నుంచి డిపాజిట్ చేసి డ్రా చేయాలి... ఒకవేళ అలా కుదరకపోతే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దగ్గర కు

2వ పేజీలో...



# ఎగ్జిబిషన్‌కు అనుమతులు ఉన్నాయా..?

అటు బడి ఇటు గ్యాస్ గోదాం మధ్యలో పెట్రోల్ బంక్

ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు..?

మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఫైర్ శాఖల అనుమతుల సంగతేంటి

ఆర్ అండ్ బి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందారా..?









**ఇల్లందు, ప్రభాతవార్త:**
ఇల్లందు పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయబోతున్న ఎగ్జిబిషన్‌పై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతంలో, ఒకవైపు పాఠశాల, మరోవైపు గ్యాస్ గోదాం మధ్యలో ఎగ్జిబిషన్ నిర్వహించడం భద్రతా ప్రమాణాలను తుంగలో తొక్కినట్లుగా కనిపిస్తోంది. ప్రమాదం జరిగితే

2వ పేజీలో...

## మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి

జిల్లా కలెక్టర్ అంకిత్...

# డిపాజిట్ డబ్బు జాడెక్కడ...?

మొదటి పేజీ తరువాయి..

వచ్చిన డబ్బును ప్రభుత్వ ట్రెజరీ/బ్యాంక్ జారీ ఖాతాలో జమ చేయాలి ... అలా ఎన్నికల నియమాలను తుంగలో తొక్కి ఏకంగా డిపాజిట్ డబ్బులను జేబులో నింపిన దుస్థితి నెలకొంది... నన్ను ఎవరు ఏమి చేయలేరు అనే రీతిలో ఏకంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దగ్గర నుంచి నగదు రూపంలో డిపాజిట్ డబ్బులు తీసుకొన్న బాగోతం పై పలువురు ఆరోపిస్తున్నారుఎన్నికలు ముగిసిన వారం లోపులో గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేసి వాటిని డ్రా చేసి పోటీ చేసిన గెలిచిన అభ్యర్థులకు అదేవిధంగా ఓడిపోయిన అభ్యర్థులు ఆ డబ్బును తిరిగి ఇవ్వాలి కానీ నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆ డబ్బు జాడ ఎక్కడో తెలియకపోగా పూర్తిగా అధికారులే మింగేసారని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయిా ఎన్నికలు అయిపోయి నెలలు గడుస్తున్నా కానీ కనీసం ఆ డబ్బులు గెలిచిన ,ఓడిపోయిన అభ్యర్థులకు ఇవ్వకపోగా ఏకంగా మండల పరిషత్ సాక్షిగా సర్పంచులను సైతం బురిడీ కొట్టించి ఓ అధికారి, ఓ ప్రజా ప్రతినిధి భర్త మధ్యవర్తృత్వం వహించి డబ్బులు ఇచ్చినట్లు సర్పంచుల తో సంతకాలు సేకరణ చేపట్టటం అధికారుల అవినీతి తేటతెల్లమైంది వివరాల్లోకి వెళితే మండలంలోని 26 గ్రామపంచాయతీలో ఉండగా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 26 గ్రామాల్లో సుమారు 226 వార్డులకు గాను 446 మంది ,26 సర్పంచ్ అభ్యర్థులకు గానూ 66 మంది సర్పంచ్ అభ్యర్థులు తమ డిపాజిట్ చెల్లించి ఎన్నికల్లో పోటీ చేశారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వానికి జనరల్ స్థానాలకు 2000 , బీసీ,ఎస్సీ,ఎస్టీలకు 1000 అదే విధంగా వార్డు నెంబర్లకు ఎస్సీ ఎస్టీలకు 250 జనరల్ ,బీసీ స్థానాలకు 500 చొప్పున ప్రభుత్వానికి డిపాజిట్ చేసి నామినేషన్ దాఖలు చేశారు నామినేషన్ వేసి స్క్రూటీ అనంతరం పోటీలో చేసిన అభ్యర్థులు గెలుపోవటములతో కొందరు గెలిచారు మరి కొందరు ఓడిపోయారు కానీ అభ్యర్థి నామినేషన్ వేసేటప్పుడు ప్రభుత్వానికి డిపాజిట్ చేసిన డబ్బులు ఎన్నికల్లో గెలిచిన ఓడిన గాని అభ్యర్థులకు అధికారులు అంద జేయాలి అది కేవలం ఎన్నికల ముగిసిన వారంలోపులోనే 10 రోజులు ఇవ్వాలి కానీ నెలల గడుస్తున్నా గాని ఇంతవరకు డబ్బులు ఇవ్వకపోగా ఆ డబ్బులను ఏకంగా మండల పరిషత్ అధికారులే మింగారని బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి అంతెందుకు ఏకంగా మండల పరిషత్తులో సమన్వయ సమావేశం రోజే హాజరైన సర్పంచులు అందరితో డబ్బులు ఇచ్చినట్లు సంతకాలు పెట్టించుకున్నారంటే అధికారుల బరితెగింపు ఏ స్థాయిలో ఉందో చూస్తే అర్థమవుతుంది సర్పంచులకు బూటకపు మాటలు చెప్పి ప్రింటర్ల కోసమని కుర్చీల కోసమని మండల పరిషత్తు అప్పుల్లో ఉందని నానా రకమైనటువంటి మాయమాటలు చెప్పి ఆ డబ్బులు మింగేసారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇంత జరుగుతున్న గాని కనీసం పర్యవేక్షించాల్సినటువంటి అధికారులు కన్నెత్తి చూడకపోవటం ఇక్కడ బీభ్మించుకున్న ఓ అధికారి అవినీతికి అద్దం పడుతుంది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి డిపాజిట్ డబ్బు తేల్చి ఆ డబ్బుల్ని పోటీ చేసిన అభ్యర్థులందరికీ ఇవ్వాలని పోటీ చేసిన అభ్యర్థులు కోరుతున్నారు కానీ డిపాజిట్ చేసిన డబ్బు చెక్కు రూపంలో అభ్యర్థులకు ఇవ్వాల్సిింది పోయి నిబంధనలకు విరుద్ధంగా వాడుకోవటం ఏంటో అర్థం కాని విశేషం

### హోటల్లో బోజన ఖర్చులకు వాడుకున్నం...ఎంపిడిఓ చుంచు శ్రీనివాసరావు

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల డిపాజిట్ డబ్బు జాడెక్కడనే విషయంపై వార్త ప్రతినిధి ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు ను వివరణ కోరగాఎన్నికల్లో డిపాజిట్ చేసిన డబ్బుల్ని వాడుకున్న మాట వాస్తవమేనని ప్రభుత్వం ఎన్నికల ఖర్చుకు డబ్బులు ఇవ్వకపోవడంతో హోటల్లో ,పలు రకాల వాటికి వాడుకున్నమని ఎంపిడిఓ చుంచు శ్రీనివాసరావు తెలిపారు మేము మాత్రమే కాదని అన్ని మండలాలలో కూడా వాడుకున్నారని ఆయన అన్నారు...

# ఎగ్జిబిషన్ కు అనుమతులు ఉన్నాయా..?

మొదటి పేజీ తరువాయి..

ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నప్పటికీ, సంబంధిత శాఖలు అనుమతులు ఇచ్చాయా..? ఇచ్చి ఉంటే ఏ నిబంధనల మేరకు..? ఇవ్వకపోతే ఎవరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగుతోంది..? అనే ప్రశ్నలు ప్రజల్లో కలకలం రేపుతున్నాయి.

### ప్రధాన శాఖల అనుమతులు ఉన్నాయా

మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఫైర్ శాఖల నుంచి తప్పనిసరిగా పొందాల్సిన అనుమతులపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మారుస్తోంది. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ నిర్వాహకులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇంత పెద్ద ఎత్తున ప్రజలు గుమికూడే కార్యక్రమానికి కనీస భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా..? అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉన్నాయా..? వంటి అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. లేదంటే చిన్న నిరక్ష ్యం పెద్ద విషాదానికి దారి తీసే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### సంబంధిత శాఖలు స్పందించాలి

ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని, ఎగ్జిబిషన్‌కు సంబంధించిన అనుమతులు, భద్రతా ప్రమాణాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలి

## -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారన్నారు. పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. అంతకుముందు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో వివిధ సంఘాల ప్రతినిధులు, ఆర్డీవో, జిల్లా అధికారులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, జిల్లా అధికారులు శ్రీనివాసరావు, దేశిరాం నాయక్, సబిత, రాజేంద్రప్రసాద్, ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్లు, గుగులోతు కిషన్‌నాయక్, ఆయా కులసంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం



**గార్ల,ఏప్రిల్5,ప్రభాతవార్త:**

హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారుల ప్రయాణం సురక్షితమని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ పాల్గొని పరిశీలించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరు విదిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పోలీస్‌శాఖ సిద్దంగా ఉందని దీనికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మహబూబాబాద్ క్రైమ్,ఏప్రిల్5,ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఒ మహిళ మృతిచెందిన సంఘ టన ఆదివారం జిల్లాలోని కురవి మండలం చేపూరి గూడెం రహదారిపై చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నగూడూరు మండలం మేగ్య తండాకు చెందిన భూక్య శిరీష(30) తమ గ్రామం నుండి మహబూబాబాద్‌కు ద్విచక్ర వాహనంపై భర్త నరేందర్‌తో కలసి వస్తున్న క్రమంలో చేపూరి గూడెం సమీపంలో రోడ్డుపై కారు ఆగి ఉండగా కారు డోర్ తీయగా అదే సమయంలో అటుగా వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనం వెనుక ఉన్న శిరీష కిందపడగా తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడమే మృతిచెందింది. మృతురాలికి ఒక చిన్నబాబు ఉన్నాడు.

# బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా సుమన్‌రెడ్డి ఏకగ్రీవం

**బయ్యారం,ఏప్రిల్5,ప్రభాతవార్త:**

బయ్యారం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో 348/2021రిజిస్ట్రేషన్ గల ప్రెస్‌క్లబ్



కార్యాయలంలో సీనియర్ జర్నలిస్టు నాయిని ఇంద్రారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మూడవ సారి ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికిగా వార్త విలేఖరి సంకపల్లి సుమన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దారావత్ వెంకట్రామ్, ఉపాధ్యక్షునిగా బానోత్ స్వామి, సహాయ కార్యదర్శిగా చామర్తి వినయ్‌కుమార్, కోశాధికారిగా భూక్య మంగుతో పాటు గౌరవ సలహాదారులుగా షేక్ జిలాని, నాయిని ఇంద్రారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన ప్రెస్‌క్లబ్ కమిటీకి షేక్ యూసఫ్‌పాషా, రామసహాయం ప్రకాష్‌రెడ్డి, కేస మునిందర్, పాముల విద్యాసాగర్, సపవత్ సంతోష్, కపిల్, సంపత్‌యాదవ్‌లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని విధాలుగా అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. తనను క్లబ్ అధ్యక్షునిగా ఏక్రగీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్ కళాజాతతో సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం

**మరిపెడ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**



పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని ఉల్లెపల్లి గ్రామంలో శనివారం రాత్రి కళాజాత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేదింపులు, డయల్ 100సేవలు ప్రాముఖ్యత వంటి సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను పెంపొందించుకోవచ్చని, సైబర్ నేరాలు, గంజాయివినియోగం, ఆన్‌లైన్ గేమింగ్ వలన కలిగే ప్రమాదాలు, మహిళలు, చిన్నారులకు సంబందించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలమ్మ, వెంకన్న, వారునడ సభ్యులు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, కానిస్టేబుళ్లు రవితేజ, గణేష్, స్వామి, కళాజాత బృందం సతీష్, తిరుపతి, ప్రవీణ్ తదతరులు పాల్గొన్నారు.

## పశువైద్యానికి పాతరేసిన సిబ్బంది..

**గట్టుసింగారంలో మూతపడిన పశువైద్యశాఖ**

**సిబ్బందిని కేటాయించని అధికారులు**

**ఇబ్బందులు పడుతున్న రైతులుఇన్ చార్జ్ గా ఎవరినీ కేటాయించని వైనం**

**తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ఎవరూ వెళ్లేందుకు సిద్ధంగా లేరని సమాచారం**

కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో పశువైద్యం రైతులకు శాపంగా మారింది. సుమారు నెలరోజులనుంచి వైద్యసేవలు నిలిచిపోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గట్టుసింగారంలోని



పశువైద్యశాలలో ఇన్ చార్జ్ గా మండలంలోని ఎవరో ఒకరు విధులు నిర్వహించేలా ప్రణాళిక అమలులో ఉంది. ప్రస్తుతం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ సాకు చూపించి సిబ్బంది ఎవరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. దీంతో గొర్రెలు, మేకల, పెంపకందారులు ప్రయాసపడి కూసుమంచికే రావాల్సి న పరిస్థితి దాపురించింది. కూసుమంచి ఆసుపత్రికి రావాలంటే తమ సమయం వెచ్చించాల్సి న పరిస్థితి ఉందని, తీరా అక్కడకు తమ పశువులను తీసుకుని వస్తే, అక్కడ కూడా వైద్యులు అందుబాటులో లేకపోయేసరికి నిరాశగా వెనుదిరగాల్సి వస్తుందని వాపోతు న్నారు.వైద్యాధికారి నీలకాంత్ వివరణ..ఇదే విషయంపై మండలవైద్యాధికారి నీలకాంత్ ను వివరణ కోరగా మండలంలో జక్కేపల్లి, ఈశ్వరమాదారం, పాలేరులలో సబ్ సెంటర్లు నడుస్తున్నాయని, గతంలో వారిలో ఎవరినో ఒకరిని వారంలో మూడురోజులు విధులు నిర్వహించాలని సూచించామ న్నారు. ఇప్పుడుకూడా అదే పరిస్థితిలో నడుచుకోవాలని సూచించామ న్నారు. అయినా సంబంధిత సిబ్బంది ఎవరూ సముఖత వ్యక్తం చేయడం లేదన్నారు. జిల్లా అధికారులు పరిస్థితి వివరించి సమస్య పరిష్కారం చేస్తామన్నారు.

## కోక్యాతండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

కూసుమంచి, ఏప్రిల్5 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని కోక్యా తండా గ్రామంలో వడిత్య మోహన్, సునీత దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై కొత్త ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం పేదలకు సొంత ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థంగా అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రతి అర్హుడికి సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు సొంత గృహాన్ని పొందుతూ సంతోషకరమైన జీవితాన్ని ప్రారంభిస్తున్నాయని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, స్థిరత్వానికి ప్రతీక అని పేర్కొంటూ ప్రభుత్వం చేపడుతున్న ఈ గృహ నిర్మాణ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదానాయక్, నాయకులు సైదులు, ఆంగోతు చందర్, నరేందర్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కొత్తగా గృహప్రవేశం చేసిన కుటుంబాన్ని వారు అభినందించారు.



## మహిళా కౌన్సిలర్ పై దాడి

**అసభ్య పదజాలంతో దూషించాడని కన్నీటి**

**పర్యమైన కౌన్సిలర్ కౌన్సిలర్ విజయ కి గాయాలు**

**పోలీస్ స్టేషన్ లో ఇరువార్గాలు ఫిర్యాదు**

వైరా టౌన్ ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో అమృత పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నవి, ఆ పనులు పదేపదే అడ్డుకుంటుంటే కౌన్సిలర్ ముల్లపాటి విజయ ఆదివారం తానే దగ్గరుండి పైప్ లైన్ నిర్మాణ



పనులను పర్యవేక్షి స్తుండగా వార్డుకు చెందిన అన్వర్ మరి కొంతమంది వ్యక్తులు అక్కడికి వచ్చి అభివృద్ధి పనులకు అడ్డుకొని పైపులు నిర్మాణాన్ని ముందుకు పోకుండా ఇబ్బంది పెడుతూ నాపై దాడి చేశారు, అసభ్యంగా పదజాలంతో మాట్లాడుతూ మహిళ అని చూడకుండా నా మీద చెయ్యి వేసి నేట్టే కాలంలో పదేవేశారు లుంగీ ఇప్పి మరి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ దాడిలో నా నా కాళ్లకు గాయం అయ్యిందని వైరా పోలీస్ స్టేషన్ లో కౌన్సిలర్ ముళ్లపాటి విజయ ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్లో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు.ఆరుగురు అదుపులో.

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 05(ప్రభాత వార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు పేట చెరువు సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గోప్య సమాచారం ఆధారంగా మధ్యాహ్నం చేపట్టిన ఈ దాడుల్లో పెద్ద ఎత్తున పేకాట జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడుల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.దాడుల్లో మూడు ద్విచక్ర వాహనాలు, ఒక కారు,నాలుగు మొబైల్ ఫోన్లు,సుమారు రూ.13 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.టాస్క్‌ఫోర్స్ ఎస్సై ప్రవీణ్ !! రామారావు మాట్లాడుతూ, పట్టుబడిన వారిని పాల్వంచ పట్టణ పోలీసులకు అప్పగించామని,వారిపై కేసు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.స్వాధీనం చేసుకున్న నగదు,వాహనాలను కూడా స్థానిక పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.అదే విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన పోలీసులు,జూదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఇటీవలి కాలంలో పట్టణ పరిధిలో పేకాట స్థావరాలు తరచూ వెలుగులోకి వస్తుండటంతో కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు .ముఖ్యంగా ఉద్యోగులు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారనే ప్రచారం సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## బర్లగూడెంలో చేతిపంపులకు మరమ్మతులు

## సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్

కామేపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చేతిపంపులకు ఆదివారం మరమ్మతులు నిర్వహించారు. సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాంబాబు ఆధ్వర్యంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీ నారాయణ,పంచాయతీ సిబ్బంది మరమ్మతులు నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా మంచినీటి హ్యాండ్ బోర్లను రిపేర్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ నాయక్ తెలిపారు.






## గాండ్లగూడెం శివారులో రోడ్డు ప్రమాదం

**ద్విచక్రవాహనంలారీ ఢీ**

**ఆంధ్రాకు చెందిన ఇద్దరు యువకులు మృతి**

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనం!!లారీ ఢీ



కొన్న సంఘటనలో ఆంధ్రాకు చెందిన ఇద్దరు యువకులు మరణించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం తాటిరామన్నగూడెం గ్రామానికి చెందిన మడకం సంతోష్(19), పండు సందీప్(20) అనే ఇద్దరు యువకులు చిచ్చోడుగుంపులో జరిగిన ఓ వేడుకలో హాజరై ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా మండలంలోని గాండ్లగూడెం గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను మార్చురీకి తరలించారు. ఎసఐ అఖిల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అతివేగంగా కారు ఆటో ఢీ

**నుజ్జునజ్జైన ఆటో**

**పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు**

ఇల్లందు, ఏప్రిల్ 5, (ప్రభాత వార్త):

అతివేగంగా వస్తున్న కారు ఆటో ఎదురెదురుగా అతి వేగంగా ఢీకొనడంతో



ఆటో నుజ్జునుజ్జైన ఘటన ఆదివారం ఇల్లెందు మండలం ముకుందాపురం ప్రధాన రహదారిపై జరిగింది. ఇల్లెందు నుంచి మహ బూబాబాద్ వైపుగా వెళ్తున్న కారు బయ్యా రం నుంచి ఇల్లెందు వైపు వస్తున్న ఆటో మితిమీరిన వేగంతో వస్తున్న క్రమంలో ఆటో కారు ఎదురుగా ఢీకొట్టుకో వడంతో ఆటో నుజ్జును జ్జయి ంది. ఈ ప్రమాదంలో గాయప డిన వారిని ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రమాద ఘటన సమయంలో ఉన్న ప్రజలు పేర్కొంటున్నారు.



# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్, తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి

భద్రాచలం,ప్రభాతవార్త:

భద్రాచలం ఐటీడీఏలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించనున్నారు. ఉదయం 10.30 వరకు ఐటీడీఏలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులందరూ దర్బార్ వేదిక వద్దకు హాజరు కావాలని పీవో రాల్ ఆదేశించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనునలందరూ సకాలంలో విజ్ఞాపన పత్రాలు అందజేయాలని కోరారు. అదేవిధంగా భద్రాచలం తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం





జరుగుతుందన్నారు.




# వైభవంగా గోదావరి నదీ హారతి

భద్రాచలం,ప్రభాతవార్త:



భద్రాచలం దివ్య క్షేత్రంలోని పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి నది హారతి పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ తదియ మాసంలోకి ప్రవేశించి భక్తుల సంఖ్యను మరింత పెంచుతుందని నదీ హారతిని వీక్షి ంచే భక్తులకు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని పురోహితులు రామవజల రవికుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ విశేషమైన చైత్ర శుద్ధ తదియ ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కూడా చాలా విశిష్టమైనదని ఆయన అన్నారు. అనంతరం పురోహితులు



గోదావరి హారతి విశేషాలను మరియు చైత్ర శుద్ధ తదియ మాసానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే సృష్టింప చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోళ్ళ భూపతి రావు దంపతులు ప్రసాదం పంపిణీ చేయడం జరిగినదని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సురేష్ శర్మ,అశోక్ కుమార్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, ప్రసాద్ శర్మ, ఫణి కుమార్ శర్మ, కృష్ణ శర్మ, తేజ శర్మ, స్వచ్ఛంద సంస్థలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం,ప్రభాతవార్త:



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం సందర్భంగా అంతరాలయంలో ఆర్జిత సేవల్లో భాగంగా అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కల్యాణాల్లో అధిక సంఖ్యలో జంటలు పాల్గొన్నారు.



# టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భద్రాచలం టీఎస్ యుటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వక్తలు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా టీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే వివక్షను ఎదుర్కొన్నప్పటికీ ఆయన వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగి దేశసేవలో నిమగ్నమయ్యారని గుర్తుచేశారు. అలాగే స్వాతంత్ర్య సమరంలో ఆయన చురుకుగా పాల్గొని, అనంతరం రాజకీయ రంగంలో కీలక పాత్ర పోషిస్తూ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా దేశ విజయానికి ఆయన చేసిన కృషి అపూర్వమని వక్తలు వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బాబుజీ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన



ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. సమాన హక్కులు అందరికీ అందేలా కృషి చేయడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, సంఘ ప్రతినిధులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టి.వి.ఎస్. ప్రసాద్, భద్రాచలం మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, దుమ్ముగూడెం అధ్యక్షులు ఎ. వెంకటేశ్వర్లు, భద్రాచలం పూర్వ ప్రధాన కార్యదర్శి జి. రామచంద్రరావు, దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులువి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్

**- ఐటీడీఏ ఎస్ డి సి రవీంద్రనాథ్**

భద్రాచలం, ప్రభాతవార్త:



దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆలు పెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఐటీడీఏ ఎస్ డి సి రవీంద్రనాథ్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంట్లో40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమములో ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, శ్రీనివాస్, లక్ష్మయ్య, మోహన్, పవన్, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగజీవన్ రామ్‌కి ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలి

**- సర్పంచ్ కృష్ణ దొర**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:

స్థానిక కుర్రాజులగుట్ట బేడ బుడగ జంగం కాలనీ బాబు జగజీవన్ రామ్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు సీనియర్ అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణదొర, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్, కవి గాయకులు జేఏసీ నాయకులు గద్దం సుధాకర్, అర్థ వెంకటేశ్వరరావు, వార్డు నెంబర్ కారం దుర్గారావు, న్యాయవాది చల్ల శివ కృష్ణ, ప్రముఖ హేతువాది డాక్టర్ భానుప్రసాద్, షెడ్యూల్ కులాల జేఏసీ అల్లాడి పౌల్ రాజ్, అలవాల రాజా పెరియార్, లో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి చిన్నపిల్లలకు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా



సర్పంచ్ మాట్లాడుతూ.. కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఈ మహానుభావునికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి అలవాల రాజా పెరియార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు కవి గాయకులు గద్దం సుధాకర్, అలవాల రాజా పెరియార్, ఏవి రావు, అల్లాడి పౌల్ రాజ్, న్యాయవాది చల్ల శివకృష్ణ, వార్డ్ నెంబర్ కారం దుర్గారావు, బేడ బుడగ జంగం యూత్ నాయకులు వీరేశలింగం, భాస్కర్, ముత్యాలు, నరసింహ, సమ్మయ్య, వీరస్వామి, రమేష్, చిరంజీవి, మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదతో గ్రామాల్లో భయాందోళనలు

### రైతుల పరిస్థితి అగమ్య గోచరం

### నియంత్రణలో విఫలమైన గ్రామపంచాయతీలు

### సర్పంచులకు సవాలుగా మారిన వానర మూకలు

కారేపల్లి  ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గత కొంతకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో విపరీతమైన కోతుల బెడదతో గ్రామస్తులతోపాటు రైతులు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. రైతులు సాగు చేసిన పంట పొలాలపై కోతుల దాడులు అధికం కావడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కోతుల బెడద నివారిస్తామని అధికారంలోకి వచ్చిన సర్పంచుల కు నేడు సవాలుగా మారింది.99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఇటీవల జరిగిన గ్రామ సభల్లో పలు పంచాయతీల్లో కోతుల నివారించాలని అధికారులకు పంచాయతీ పాలకవర్గానికి విజ్ఞాపనలు అందజేశారు సింగరేణి మండలం వ్యాప్తంగా రోజురోజుకు కోతుల బీభత్సం.. పెరిగిపోతుంది. పలు ప్రాంతాలలో కోతులు దాడులు చేసిన సంఘటనలో పలువురికి గాయాలవుతున్న గ్రామపంచాయతీలో కోతుల నివారణలో పూర్తిగా విఫలమవుతున్నట్లు తెలుస్తుంది ఇటీవల కాలంలో కోతుల మనుషులపై చేస్తున్న దాడులు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం గ్రామాల్లో నడిచి వెళ్లేందుకు కూడా భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో సైతం విద్యుత్ దీపాల వద్ద కోతులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. స్థానిక కారేపల్లి బస్టాండ్ సెంటర్లో గల దుకాణాల వద్ద కోతులు సంచరిస్తూ నాన ఇబ్బందులు పెడుతున్నాయి. ఇటీవల కాలంలో మాదారం, పేరుపల్లి, ఇతర ప్రాంతాలలో కోతులు ఇళ్లల్లో ఉన్న పలువురిని గాయపరచడంతో ఆసుపత్రి పాలయ్యారు. ఇకపోతే పంట పొలాల పరిస్తితి దయనీయంగా మారింది. ప్రస్తుతం పత్తి చేలు కాపు దశలో ఉన్న తరుణంలో మూకుమ్మడిగా కోతులు సంచరిస్తూ రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయి. రైతులు రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ఎలాంటి ఫలితం కనబడట్లేదు. వరి పొలాల్లో వరి ఈనె దశలో ఉన్న తరుణంలో నష్టపరుస్తున్నాయి. దుకాణాల నుండిసామానులు తీసుకునేవారి పైనా పిల్లలపైనా కోతులు ఆకారణంగా దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులను పట్టుకునే విషయంలో పంచాయతీలు నిర్లక్ష ధోరణి అవలంబిస్తూ వెనుకాడుతున్న కారణంగా ఆయా గ్రామాలలో విలేజి డెవలప్మెంట్ కమిటీలకు బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీలకు వచ్చే నిధులే తమ పర్యవేక్షణకే సరిపోవడంలేదని కోతులు పట్టివేసేందుకు ఎక్కడ నుండి నిధులు సమకూర్చాలని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. కారేపల్లిలో గల కెజిబివిలో పక్కనే చెట్లు ఉన్నాయి కోరుతున్నారు. తీవ్రంగా వరద కాలువ ఉండటంతో పాటు విపరీతమైన చెట్లు ఉండడంతో విద్యాలయప్రాంగణంలోనే విపరీతమైన కోతులు సంచరిస్తుండటంతో బాలికలు తీవ్ర ఇబ్బందు పడుతున్నారు. భోజన సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా అన్నం ప్లేట్లను ఎత్తుకుని కోతులు తీసుకెళ్తున్నాయి. ఇకపోతే కారేపల్లి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, బిసి కాలనీ, రైల్వే స్టేషన్ బజారులో వందలాది కోతులు రహదా మార్గంపైనే సంచరిస్తూ తీవ్ర ఇబ్బందుల గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీల్లో కోతుల బెడద నివారిం క్రమంలో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





# ఆదివాసీల ఆరాధ్యుడు కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

**టి ఏ జి ఎస్ సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు**

**ఐక్యతతో ఆదివాసీలు విగ్రహం  ఏర్పాటుకు కృషి చేయాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ పిలుపు భూమి పూజ**

**కార్యక్రమాన్ని నిర్వహించిన కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ**

కామేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఏ జి ఎస్ ) ఆధ్వర్యంలో ఆదివాసీల ఆరాధ్యుడు,ఆదివాసి ఉద్యమ నాయకు డు ఏజెన్సీలో ఆదివాసుల హక్కులకై ప్రా ణాలు అర్పించిన కొమరం భీమ్ విగ్రహాన్ని కామేపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేయ నున్నామని దానికి మండలంలో ఉన్న ఆదివాసులు అందరూ సహకరించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు.విగ్రహ ఏర్పాటుకు భూ మి పూజా కార్యక్రమాన్ని కామేపల్లి క్రాస్ రో డ్ వద్ద ఆదివారం నిర్వహించారు.కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వ హించారు.అనంతరం దుగ్గి కృష్ణ మాట్లా డుతూ దేశంలో ఆదివాసీల హక్కుల కో సం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవని ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొ మురం భీమ్ 'జల్‌జంగిల్‌జమీన్' నినా దానికి ప్రతీకగా నిలిచిపోయడని కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సా మాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మో గించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుం డెల్లో సింహ స్వప్నంగా మారిన కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటులో మండలం లో ఉన్న ఆదివాసీ లు భాగస్వాములు కావా లని కోరారు.కొమరం భీమ్ దాదా ఉద్యమ స్ఫూర్తితో ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటిడిఏ ను ఏర్పాటు చేసుకొనుటకు ఉధృతంగా  పోరాటం నిర్వహించాలని, జిల్లాలో ఉన్న ఏజెన్సీ మండలాల్లో ఉన్న గ్రామాలకు సీ తారామ ప్రాజెక్టు ద్వారా త్రాగు సాగు నీటి ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు వజ్జ రామారావు, సంఘం సీనియర్ నాయకులు బండ్ల జోగయ్య, కరపటి సీతారామయ్య, ఎరుపోతు భద్ర య్య, మాజీ సర్పంచ్ అరెం రవి, ఊటు కూరు మాజీ సర్పంచ్ కోడెం సులోచన, ఉద్యోగుల సంఘం నాయకులు దుగ్గి పాపారాణి, బుచ్చి రాములు, కిన్నెర రామచంద్రయ్య,వీసం భాస్కర్, వరలక్ష్మి, ముకేశ్, లక్ష్మయ్య, కోటేశ్వరరావు, అరుణ్, గోపి పాల్గొన్నారు.



# కొబ్బరి బొండం నీళ్లు..సర్వరోగ నివారిణి

**తీయటి కొబ్బరి నీళ్లు కావాలా..**

**అవి నాణ్యమైన లేక ఏవైనా రసాయనాలు కలిసినాయా..**


**తెలుసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి.**

**నేటి రోజులలో ప్రతిదీ కల్తీ అవుతుంది..**

**కావున కొనే ముందు జాగ్రత్త..నిపుణుల సూచనలు.**

ఏన్కూరు,ఏప్రిల్ 05, ప్రభాతవార్త :

సహజ సిద్ధంగా లభించే కొబ్బరి నీళ్లలో ఔషధ గుణాలు అధికంగా ఉంటాయి. ఎండాకాలంలో వేసవి తాపం నుంచి ఉపశమనం పొందటానికి..అలసట నుం చి తక్షణ శక్తిని పెంచుకోవడానికి ప్రజల కొబ్బరి నీళ్లు తాగుతుంటారు.చాలా మందికి ఎండలో బాగా తిరిగిన..బాగా అలసటగా అనిపించిన వెంటనే గుర్తు కు వచ్చేది కొబ్బరి బొండం.ఎన్నో రకాల శీతల పానీయాలు ఉన్న..దాహార్తిని తీర్చి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేది కొబ్బరి బొండం మాత్రమే. కొబ్బరి బొం డం నీటిని సర్వరోగ నివారణగా భావిస్తారు.ఎండలు మండిపోతున్నాయి..బ యటికి వెళ్తే చాలు దాహంతో గొంతు ఎండిపోతుంది.అలాంటి సమయంలో మనకు వెంటనే గుర్తుకు వచ్చేవి..రంగు రంగుల శీతల పానీయాలు..కూల్  డ్రింక్స్..థమ్స అప్..పెప్సీ..కోకాకోలా..లిమ్కా లేదా సోడాలు కానీ ఇవి తా త్కాలికంగా దాహాన్ని తీర్చినా ఆరోగ్యానికి మాత్రం చేటు చేస్తాయి. వీటికి బ దులుగా ప్రకృతి ప్రసాదించిన కొబ్బరినీళ్లు తాగడం వలన శరీరం లోపల నుం డి చల్లబడుతుంది.వేసవి వచ్చిందంటే చాలు..ప్రతి ఒక్కరు చల్లదనం కొరకు చల్లటి పానీయాల కొరకు తగిలిన ఎండ వేడి మిని తట్టుకోవడానికి రోడ్డుకి ఇ రువైపులా అందమైన అద్దాలలో ఈ రసాయనాలు కలుపుతున్నారో..ఏమో తెలియదు.కొబ్బరి తిత్రా లో ప్యాక్ చేసి రకరకాల రంగులతో అందమైన టే బుల్ లతో మార్కెట్లో దర్శనమిస్తున్నాయి.ఏది కొనాలి..ఏది తాగాలి..ఏది నా ణ్యమైనది..ఏది మంచిది తెలుసుకోవాలంటే..నేటి రోజులలో ప్రతి వస్తువు క ల్తీ. కావున మన ఆరోగ్యాన్ని మనమే..జాగ్రత్తగా ఉండాలంటే ప్రతి దాన్ని క్షుణ ముగా పరిశీలించి వాటి యొక్క నాణ్యత దానిపై ముద్రించిన లోగా వాటిని గ మనించి కొనుగోలు చేయడం..నేటి రోజులలో ప్రకృతిలో లభించే..ప్రకృతి అం దించే సముద్రపు నీటి ఒడ్డున అందమైన గాలులు వీచుకుంటూ..చల్లనినీళ్లు అందించడానికి మేమున్నామంటూ కొబ్బరి చెట్లు స్వాగతం పలుకుతుంటా యి.కానీ వాటిలో కూడా కల్తీలు జరుగుతున్న సంఘటనలు చాలా కనిపిస్తా యి..ఈ వేసవిలో జాగ్రత్తలు పాటించి..కొబ్బరి నీళ్లను సేవించడం మంచిదని నిపుణులు సూచనలు చేయుచున్నారు.కొబ్బరికాయను కొనేముందు ఈ మూడు చోట్ల నొక్కి చూడండి ఇలా! చాలా మందికి ఒక సందేశం ఉంటుంది. కొబ్బరి బొండం కొన్న తరువాత అందులో నీళ్లు తక్కువగా ఉండటం..తీపి లే కపోవడం వంటివి జరుగు తుంటాయి.మరి తీపి నీళ్లు పుష్కలంగా ఉన్న కొ బ్బరి బోండాన్ని ఎలాగు గుర్తించాలి..



### కొబ్బరి నీళ్లు ఇతర పానీయాల కంటే ఎం దుకు మేలు.?

వంటి ఆసక్తికరమైన విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.కొబ్బరి నీరు..ప్రకృతి ఇచ్చిన ఎనర్జీ డ్రింక్.కొబ్బరి బొండం వేసవిలో శరీరానికి తక్షణ శక్తిని..చలువను ఇచ్చే ఒక అద్భుత మైన సహజ పానీయం..శరీరాన్ని ఎప్పుడు తేమగా ఉంచుకోవడానికి నీరు ఎంత ముఖ్యమో..ఎలక్ట్రోలైట్స్ ఉన్న కొబ్బరి నీళ్లు అంతకంటే ముఖ్యం.శీత ల పానీయాలలో చక్కెర..రసాయనాలు ఎక్కువగా ఉంటాయి.కానీ కొబ్బరి నీ ళ్లు లో సహజసిద్ధమైన పొటాషియం..మెగ్నీషియం..ఉండటంవల్ల ఇది గుండె కు..చర్మానికి ఎంతో మేలు చేస్తుంది.వేసవిలో వచ్చే అలసటను ఇది చిటికలో మాయం చేస్తుంది.కాల్షియం వంటి ఎలక్ట్రో  లైట్లు పుష్కలంగా ఉంటాయి.ఇ ది రోగ నిరోధక శక్తిని పెంచడం..డీ హైడ్రేషన్ తగ్గించడం..రక్తపోటు నియంత్రం చడం..ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.

### తీపి నీళ్లు ఉన్న బొండాన్ని ఎంచుకోవడం ఎలా..

కొబ్బరి బొండం కొనేటప్పుడు ఈ చిన్న ట్రిక్స్ పాటిస్తే..మీరు ఎప్పుడు తీపి నీ ళ్లనే ఆస్వాదించవచ్చు. :రంగును గమనించండి : ముదురు ఆకుపచ్చ లేదా.. లేత పసుపు రంగులో ఉండే కొబ్బరి బొండాలను ఎంచుకోవడం ఉత్తమం.ఇ వి తాజాగా ఉండి..నీరు తియ్యగా ఉండే చేస్తాయి. : ఆకారం ముఖ్యం: సాధా రణంగా మనము గుండ్రంగా ఉన్న కొబ్బరి బోండాలను తీసుకుంటాము.కానీ శంకు ఆకారంలో ఉండే కొబ్బరి బోండాలలో గింజ(కొబ్బరి) తక్కువగా ఉండి.. నీరు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.: ఆ మూడు కళ్ల రహస్యం : కొబ్బ రి బొండం పైన ఉండే మూడు కళ్లు వంటి భాగాలను మెల్లగా నొక్కి చూడండి. అవి కొంచెం తడిగా లేదా మెత్తగా అనిపిస్తే..అందులో నీరు తీయగా ఉన్నా యని అర్థం చేసుకోవచ్చు.వేసవిలో అనారోగ్యకరమైన పానీయాలకు దూరం గా ఉండి.. ప్రకృతి సిద్ధమైన కొబ్బరి నీళ్లను ఆశ్రయించండి.ఇది మి దాహాన్ని తీర్చడమే కాకుండా..శరీరానికి కావలసిన పోషకాలు కూడా అందిస్తుంది.ఒ క్క సారి కొబ్బరి బోండం కొనేటప్పుడు ఈ చిట్కాలను గుర్తుంచుకోండి! మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలంటే తరచూ పలు జాగ్రత్తలు వహించి.. కొబ్బరి నీళ్లపై శ్రద్ధ.. నాణ్యత గమనించి ఎక్కడైనా  ఏదైనా లోపాలు కనిపిస్తే వెంటనే అటువంటి కొబ్బరి నీళ్లు తాగక పోవడమే మంచిదని నిపుణులు చె బుతున్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికై శ్రమించిన అసమాన్యుడు

**- రుద్రంపూర్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి...**



రుద్రంపూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: నాలుగు దశాబ్దాల పాటుగా నిరంతర రాజకీయాలపై ప్రతిభా గల కార్య అధ్యక్షులు.. పీడిత తాడిత వర్గాల ఆశాజ్యోతి.. ఆణిముత్యము అట్టడుగు వర్గాల అభ్యున్నతికై శ్రమించిన అసమాన్యుడు బాబు జగ్జీవన్ రామ్ అని గుడెల్లి యాకయ్య అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని రుద్రంపూర్ మార్కెట్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయన నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. అనంతరం గూడెల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ... ఈ దేశంలోనే అత్యంత కీర్తి శిఖరాల పైకి ఎదిగిన దళిత ఆశాజ్యోతి అని సేవలను కొనియాడారు. మొదటి వార్డు మెంబర్ సలిగంటి నవీను మాదిగ, రుద్రంపూర్ 14వ వార్డు నెంబర్ ఆ రెల్లి శ్రీనివాస్ మాదిగ పూలమాలలు వేశారు. రుద్రంపూర్ మాదిగ కుల సంఘం సెక్రటరీ శనిగారపు భద్రయ్య మాదిగ, పొన్నగంటి రాజు మాదిగ, చెరుపల్లి నాగరాజు మాదిగ, కొవ్వూరి రాజేశ్వరరావు మాదిగ, కొంకటి కృష్ణ మాదిగ, పోతారపు రాజయ్య మాదిగ, కరుణాకర్ మాదిగ, తాండ్ర విజయ్, గోకారపు శ్రీరాములు , మంద సంజీవ్, తోకల రామచందర్, ఎడ్లమని, సిరిపెల్లి వెంకట్, బొమ్మకంటి మధుకర్, బండ శ్రావణ్, పారునంది కొమరయ్య, కిరణ్, రామస్వామి, గూడెల్లి ముఖేష్, పృథ్వి సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు...

**- జయంతి వేడుకల్లో పాల్గొన్న సాబీర్ పాషా, మేయర్ గణేష్**



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: సంఘ సంస్కర్తగా, దళితుల పక్షపాతిగా బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు నేటితరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఆదివారం స్థానిక బస్ స్టాండ్ సెంటర్ లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణం కమిటీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సాబీర్ పాషా తొలుత జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యుదయానికి అహర్నిశలు కృషి చేశారని, మహానీయుల్లో జగ్జీవన్ రామ్ ప్రముఖుడన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా నిస్వార్థంగా సేవలందించారని, మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడన్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్లమెంటేరియన్ గా ప్రజల పక్షాన వారి గళాన్ని వినిపించి ప్రజలు, నిమ్నజాతి సంక్షేమకోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. అసమానతలు లేని సమాజ స్థాపనకోసం జగ్జీవన్ రామ్ పరితపించాడని అన్నారు. అయన అందించిన సేవలకు గుర్తింపుగా దేశ ప్రజలు బాబూజీగా నామకరణం చేశారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని కులరక్కసిని పారద్రోలేందుకు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షి ంచుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అన్నారావు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, నాయకులు రెహమాన్, ఆవుల సతీష్, అలపాటి ప్రసాద్, నరేంద్ర, రామారావు, సంజీవరావు, వెంకటేష్, దినేష్, నరేష్, పండు, వెంకటరత్నం, రాజేష్, జిలానీ, రమేష్, బాలాజీ, తులసి రామ్, బాబురావు, కోమటి శ్రీను, అల్లి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కాల్వ భాస్కర్, కొత్తపల్లి సోమయ్య, దండోర శ్రీను, కత్తి శ్రీను, సందీప్, దేవీలాల్, రమేష్ నాయక్, కాల్వ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: పాల్వంచ లోని కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ఆధ్వర్యంలో.... ఎంసీఆర్ హాల్లో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ...... బాబు జగ్జీవన్ రామ్ సాధారణ దళిత కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో భారత ఉప ప్రధానిగా, అలాగే ఎన్నో ముఖ్యమైన శాఖల మంత్రి పదవులను నిష్కలంకంగా నిర్వహించటం జరిగినదని, అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే మనం జగ్జీవన్ రామ్‌కి ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు సత్యనారాయణ, జి.వీ. ధర్మారావు, కృష్ణ, ఇంచార్జి డివై. సీసీఏ జార్జ్ , ఇంచార్జి ఎస్ఈ, సివిల్ వెంకటేశ్వర్లు, ఎస్పిఎఫ్ డ్యూటీ ఆఫీసర్ సీతారామయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధా కృష్ణ,ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల బాంధవుడు జగ్జీవన్ రామ్

**- బాబుజీ స్ఫూర్తితోనే బహుజన వర్గాలకు రాజకీయ అధికారం**


**- సమసమాజ స్థాపనలో ఆయన పాత్ర చిరస్మరణీయం**

**- బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే నిజమైన నివాళి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**




కొత్తగూడెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: అణగారిన వర్గాల బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవం సందర్భంగా కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్, పాల్వంచ బస్టాండ్ సెంటర్లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొలుత జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ... బాబుజీ స్ఫూర్తితోనే నేడు బహుజన వర్గాలకు రాజకీయ అధికారం లభిస్తోందని, సమసమాజ స్థాపనలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, అప్పుడే ఆయన ఆశయ సాధన జరుగుతుందని, అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశ ఉప ప్రధానిగా పారదర్శకమైన పాలన అందించిన ధీశాలి అని, హరిత విప్లవంతో దేశ ఆహార భద్రతకు బలమైన బాటలు వేశారని గుర్తు చేశారు. దళిత బాంధవుడైన ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత నేడు ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన నేటి తరానికి దిక్సూచి అని సాబీర్ పాషా వివరించారు.




## ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశం

**- యూనియన్‌లో కొత్త కార్యవర్గం ఎన్నిక, చేరికలు**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 05(ప్రభాతవార్త):




తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) ఆధ్వర్యంలో కేటీపీఎస్ ఏ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.వి. రామారావు అధ్యక్షత వహించారు.సమావేశంలో టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీకి సంబంధించిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలను నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి,సిద్దిపేట,నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో ఎన్పీడీసీఎల్ యూనియన్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బి.దేవ్ సింగ్, ఉపాధ్యక్షుడిగా బి.స్వామి,ప్రధాన కార్యదర్శిగా ఏ. నాగరాజు, సహాయ కార్యదర్శిగా వి.మోతీలాల్,ప్రచార కార్యదర్శిగా ఆర్.యాకయ్య, కోశాధికారిగా సి.హెచ్. కిష్టయ్య ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా కె. బాలరాజు,జి.వేణు, యం.రాజు,ఎల్.బలరాం లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే.వి. రామారావు మాట్లాడుతూ, కార్మికులు కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే కార్మిక సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను యూనియన్ సభ్యులు అభినందించారు. ఇదిలా ఉండగా,హెచ్142 యూనియన్‌లో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలోని జనగాం, ములుగు, పెద్దపల్లి, జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల నుంచి సుమారు 25 మంది కార్మికులు యూనియన్‌లో చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షుడు కే.వి.రామారావు కండువాలు కప్పి సభ్యత్వ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసాచారి, డి.సత్యరాజ్, స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, వి.కోటేశ్వరరావు, యాకయ్య, బిక్షపతి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## గండుగులపల్లిలో నేడు ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**- ప్రజా పాలన 99 రోజుల ప్రగతిపై కీలక చర్చ**

ములకలపల్లి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : అశ్వారావుపేట నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు సోమవారం (ఏప్రిల్ 06) గండుగులపల్లిలో సమావేశం జరగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షత వహించనున్నారు.ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక అమలు పరిస్థితులపై విస్తృతంగా చర్చించనున్నారు. నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలానికి చెందిన సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.సమీక్షలో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించనున్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పురోగతి, లబ్ధిదారుల ఎంపిక మరియు అమలు విధానంపై చర్చించనున్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ముఖ్యంగా పారిశుధ్యం, రహదారులు మరియు ఇతర వసతుల కల్పనపై కూడా సమీక్ష జరగనుంది.అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ములకలపల్లి ఎంపీడీఓ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉత్కంఠత రేపిన ఫైనల్స్...

- ఖాకీ జట్టుపై శంభో జట్టు ఘన విజయం
- ప్రకాశం స్టేడియం గ్రౌండ్ను గ్రాస్ కోర్టుగా మార్చేందుకు కృషి చేస్తాం
- సింగరేణి జీఎం వెల్ఫేర్ కిరణ్ కుమార్
- బహుమతి ప్రధానోత్సవంలో ప్రముఖులు

**కొత్తగూడెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**


మొదటి బహుమతి అందుకున్న శంభో 11 జట్టు

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని సింగరేణి ప్రకాశం స్టేడియంలో గతవారం పది రోజులుగా నిర్వహిస్తున్న కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. చివరి రోజు ఖాకీ 11 (6వ బేటాలియన్) కొత్తగూడెం శంభో 11 జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ముగింపు సందర్భంగా సింగరేణి జీఎం పర్సనల్ కిరణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సీఐ నరేష్ కుమార్ లు పాల్గొన్నారు. సీనియర్ క్రీడాకారుడు భాస్కర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ 2 బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం స్టేడియంలో ఆదివారం ఘనంగా జరిగింది. చాంపియన్స్ ట్రోఫీ విజేతలుగా శంభో 11, రన్నర్సుగా కాకి 11 జట్లు నిలిచాయి. విజేతలకు జీఎం కిరణ్ కుమార్ తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బహుమతుల అందజేశారు. ఈ సందర్భంగా జీఎం కిరణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రాస్ కోర్టుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మండుటెండల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చూపడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు అభివృద్ధికి సింగరేణి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా


మాట్లాడుతున్న సాబీర్ పాషా


మాట్లాడుతున్న జీఎం కిరణ్

మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాంబశివరావు ఆధ్వర్యంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. మెగా స్టేడియాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాలు స్థలాన్ని చూస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎన్నో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. శ్రీ నరేష్ కుమార్ మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుద్యానికి ఎంతో తోడ్పాటు ఇస్తాయని అన్నారు. స్నేహపూర్వక వాతావరణం లో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో క్రీడలకు కొంత సమయం కేటాయించాలని సూచించారు. విన్నర్స్ జట్టు శంభో లెవెల్ టీం కెప్టెన్ శంకర్ మాట్లాడుతూ... జట్టు సభ్యుల సమిష్ఠ కృషితోనే ఘనవిజయం సాధించామని అన్నారు. స్నేహ పుర వాతావరణం లో క్రీడా పోటీలు నిర్వహించి వేసవి ఎండల దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రోగ్రాం లో అంపైర్లుగా అరుణ్ కుమార్, కృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శంభో 11 జట్టు కెప్టెన్ శంకర్, కాకి జట్టు కెప్టెన్ క్రాంతి తో పాటు వెలుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి రాజేందర్, సీనియర్ క్రీడాకారుడు సిఐ నరేష్, అసిస్టెంట్ కమాండంట్ దేవినేని శ్రీనివాసరావు, క్రాంతి కుమార్, గోపాల్, పాపయ్య, బలం వినోద్ కుమార్, సీనియర్ క్రీడాకారులు ఓజి రమేష్ , అప్పన్న, వేణుగోపాల్, క్రాంతి, కృష్ణ రాథోడ్, మహేష్ రాత మల్ల సురేష్ చిన్న బాబు నాని, నిర్వాహకులు మహేష్, భాస్కర్, లక్ష్మణ్ కట్ట, చిన్నబాబు, నని, వేణుగోపాల్, అరుణ్, ఖదీర్ పాల్గొన్నారు.



చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్...

**కొత్తగూడెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**




ఈనెల 6న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నవభారత నిర్మాత జగ్జీవన్‌రామ్

- ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి
- నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు. చిన్నతనం నుండే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన, విద్యనే ఆయుధంగా మలచుకుని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగ్జీవన్‌రామ్ గారు కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు ఎస్పీ వివరించారు. బాబు జగ్జీవన్‌రామ్ గారి జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎస్పీ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని ఎస్పీ పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ, మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఎంటిఓ సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు ప్రవీణ్, రవి, రామకృష్ణ, మనీషాలు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో భక్తుల రద్దీ

- ఈ రోజు రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్ బహిరంగ వేలం

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 05(ప్రభాతవార్త):**

కేశవాపురం-జగన్నాధపురం గ్రామ పరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుంచీ కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తూ బోనాలు సమర్పించారు. ఆలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, ఒడిబియ్యం, చీరలు తదితర మొక్కులు చెల్లించుకొని భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు సౌకర్యార్థం ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాదం, మంచినీటి వసతి వంటి ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు పర్యవేక్షి ంచారు. ఇదిలా




ఉండగా, దేవస్థానంలో రేపు (06.04.2026) సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సీల్డ్ టెండర్‌కంబహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దేవస్థానానికి చెందిన రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్ , కొత్త కాంప్లెక్స్‌లోని షాపులు (1, 2), పూలదండలు విక్రయ హక్కులు, ఫోటోగ్రఫీ హక్కులు, అలాగే 4500 చీరల అమ్మకానికి టెండర్ ప్రక్రియ చేపడతారు. ఇతర వివరాల కోసం దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఘనంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వారికోత్సోవం

- చదువు సంస్కారం నేర్పాలి...
- సమాజ హితం కోసం ఉపయోగపడాలి
- కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

నేటి బాలలే రేపటి భవితకు మార్గదర్శకులు అని, వారికి చదువుతో పాటు చక్కని సంస్కారం, నైతిక విలువలకు నేర్పాలి అని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ 14 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో జరిగిన వార్షికోత్సవం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ... చదువు కేవలం సంపాదన కోసం కారాదు అన్నారు. చదువు తో పాటు సమాజం పట్ల అవగాహనా కలిగి జీవించేలా తీర్చిదిద్దాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారిని మదుర వాణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో పాఠశాలల కన్నా రెట్టింపు బాధ్యత తల్లితండ్రులది అని అన్నారు. కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాష మాట్లాడూతూ... విద్య వ్యాపారం గా మారిన ఈ




రోజుల్లో మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో అందరీ అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న మోడ్రన్ ఇఖ్రా యానమాణ్యి అబినందించారు. మొక్కల వెంకటయ్య మాట్లాడుతూ... పచ్చని ఆహ్లాదకరమైన వాతవర్ణంలో నైతిక విలువలతో కూడిన విద్యకు పెట్టింది పేరు మోడ్రన్ ఇఖ్రా పాఠశాల అని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఖిఖిచదువ విలువ తెలుపుతూ, స్వచ్ఛ భారతం, రైతులే దేశానికి వెన్నెముక, కాలం విలువ తెలుసుకోఖిఖి అన్న ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కర్సపాండెంట్ అబ్దుల్ బాసిత్, ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తాన, వార్డు కౌన్సిలర్ కూరపాటి సుదాకర్, టిచర్లు, లక్ష్మి ప్రసన్న, శిరిషా, సల్మా, విజయ లక్ష్మి, లతీఫా, సరస్వతీ, అనితా, నుసరత్, సల్మా జబీన్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు...

### - 10వ వార్డులో కోతుల బెడదకు చెక్..

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలోని ఏ వీధిలో చూసిన కోతుల సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు కునుకు లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, పదో వార్డు కౌన్సిలర్ మట్ట దేవజ్యోతిరంగంలోకి దిగి కోతులుకిచెక్పెట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు జలగంనగర్ ప్రజలు గత కొంతకాలంగాఎదుర్కొంటున్న కోతుల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్థానికులను భయాందోళనకు గురిచేయడమే కాకుండా, ఇళ్లలోకి చొరబడివస్తువులను నాశనం చేస్తున్నాయని పలువురు నివాసితులు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతోఈ సమస్యను స్థానిక వార్డు కౌన్సిలర్ దేవ జ్యోతి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మున్సిపల్ చైర్ పర్సన్ రిహన కమల్ పాషాదృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, కోతులను పట్టుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఎమ్మెల్యేసహకారంమార్గదర్శకత్వంలో, మున్సిపల్ చైర్మన్ ప్రత్యేకంగా కోతులు పట్టే బృందాన్నిరప్పించారు. కోతులను పట్టుకునే బృందం గత రెండు రోజుల నుంచి పట్టణంలోని పలు వార్డులతో పాటు ఆదివారం రోజున పదవ వార్డులోని పలు వీధుల్లో గాలింపు చేపట్టిన బృందం, అత్యంత చాకచక్యంగా కోతులను పట్టుకొని బోన్లలో బంధించారు. పట్టుబడిన కోతులను అటవీ ప్రాంతంలో సురక్షి తంగా వదిలివేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. చాలా రోజులుగా తమను వేధిస్తున్న కోతుల బెడద నుండి విముక్తి కలిగించినందుకు 10వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానాకమల్ భాష, కౌన్సిలర్ మట్ట దేవ జ్యోతి లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఆర్టీసీడిపోలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డి ఎం మాట్లాడుతూ భారతదేశానికి ఆయన చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు. భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను డి ఎం లక్ష్మీ నారాయణకొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్



మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జగన్నాథం, వెంకటయ్య, బసవయ్య, బాలస్వామి, టీ ఐ త్రీ జాకబ్, ఏడీసీలు కిరణ్ బాబు, కాంతారావు, సత్యం వీరితోపాటు గ్యారేజీ సిబ్బంది పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే..

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూ డి మహేష్ లు ఆదివారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్మరించుకున్నారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూసామాజిక న్యాయం కోసం, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా వారి పోరాటం కొనసాగిందని తెలిపారు. రక్షణ, వ్యవసాయ, కార్మిక వంటి కీలక శాఖలకు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి, స్వాతంత్ర్యానంతర స్వయంపాలనలో దేశ ప్రగతి కోసం తనవంతు కృషి చేశారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి వంటి





పదవులతో నాటి ప్రభుత్వంలో ఎస్సీ (మాదిగ) కుల నాయకత్వానికి ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని సండ్ర గుర్తుచేశారు. దళితుల సాధికారత కోసం దళిత బంధు వంటి విప్లవాత్మక పథకాన్ని అమలు చేయడంలో బాబూ జగ్జీవన్ రామ్ ఆలోచనల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని మాజీ ఎమ్మెల్యేసండ్ర వెంకట వీరయ్య, మహేష్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు

### - బాబు జగజీవన్ రావ్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**



భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాని రహదారి పక్కన ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రహనా కమలపాషాలు పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా విధులు నిర్వహించి నాడు సామాజిక న్యాయం కోసం వర్ణ వివాక్షతకు వ్యతిరేకంగాపనిచేసిన మహానీయుడు బాబు జగజ్జీవన్ రామ్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండి కమల పాషా, నరుకుల్ల రవి, నాయుడు వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు పార్టీ నాయకులు హాజరయ్యారు.

### - ఏంసూర్ లో...

భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త మాజీ కేంద్రమంత్రి, బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఏంసూరు మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలు మేరకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అట్లూరి సత్యనారాయణ రెడ్డి లా ఆధ్వర్యంలో ఆదివారం విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాబుజగ్జీవన్ రామ్ ఆనాడు ప్రజల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు వెల్లి జగన్మోహన్రావు జయలక్ష్మి పురం సర్పంచ్ గడపర్తి శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి బొమ్మనపోయిన వెంకటేశ్వరరావు, సర్పంచ్ కనుమతి రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటమర్తి సురేష్, తదితర ఆ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

## నాణ్యమైన విద్యతోనే విద్యార్థికి ఉన్నత భవిష్యత్తు

### - పాఠశాల ఎంపికే తొలి మెట్టు

### - వికాస్ పాఠశాల కరస్పాండెంట్ వై.లావణ్య

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి భవిష్యత్తు తరగతి గది నుంచి నాణ్యమైన విద్యతోనే ఆరంభం అవుతుందని, అందులో పాఠశాల ఎంపిక తొలి మెట్టుగా నిలుస్తుందని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ వై.లావణ్య అన్నారు. అత్యంత తక్కువ సమయంలో విద్యార్థుల తల్లిదండ్రుల మనసు గెలుచుకున్న పాఠశాలలో వికాస్ పాఠశాల సక్సెస్ ఫుల్ గ్రాఫ్ తో ముందు వరుసలో ఉన్న ప్రగతిపై లావణ్య స్పందించారు. ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలో నెలకొల్పిన తమ పాఠశాల సక్సెస్ ఫుల్ గ్రాఫ్ తో నడుస్తుందని, తమ పాఠశాలలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధతో నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ మరింత పెరుగుతుందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా నైపుణ్యతను ప్రతి పాఠ్యాంశాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభతరంగా అన్ని అంశాలను క్రోడీకరించి ముందుకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో తమ పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, ఎవరు ముందుగా తమ పిల్లలను అడ్మిషన్ చేయిస్తారో వారికి మాత్రమే స్థానం లభిస్తుందని, పరిమితి సీట్లను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఏ పాఠశాలను ఎంపిక చేసుకుంటే తమ పిల్లల భవిష్యత్తు మంచి మార్గంలో ఉంటుందో అటువంటి పాఠశాలను ఎంపిక చేసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశాన్ని వికాస్ పాఠశాల కల్పిస్తుందన్నారు.

## నర్సాపురంలో బిజెపి వ్యవస్థాపక దినోత్సవం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 5:**



మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నవరపు సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ పార్టీ వ్యస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు దివంగత కొదమూరు రాఘవయ్య చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించ్చారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరు రామారావు, నాయకులు తెల్లం నరసింహారావు, నాగ శ్రీనివాసరావు, బాదావత్ వెంకటరామ్, ముక్తి కాంతారావు, రవి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో భూమి పూజ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 05:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీకే ఓసి-4 దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించి ఈ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తిచేసి ఉత్పాదకతను పెంచాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, దుర్గ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ ముత్తుకుమార్, రాజు భాయ్, బిపిన్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు

**మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 5:**

మణుగూరు మండల కేంద్రం లోని అశోక్ నగర్ గ్రామం నందు టెలిఫోన్ ఎక్స్ చేంజ్ వద్ద నందమూరి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నందమూరి సేవా సమితి అధ్యక్షుడు వీరపనేని చెన్నకేశవరావు, నందమూరి అభిమానులు పాల్వాయి సుధాకర్, అసిరి నాయుడు, మేదరమెట్ల శ్రీనివాస రావు, యలమాటి పూర్ణ,దారపునేని హరి కర్ల వెంకన్న, తాతా ప్రసాద్, వల్లభనేని రమణ, కొర్లపాటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలి

**- మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 05:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని కోరుతూ ఏరియా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ఓటు జిఎం బి శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేసినట్లు ఆదివారం తెలిపారు. ఇటీవల ఏరియాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయనని పారిశుద్ధ్య కార్మికులు, రోడ్స్ క్లీనింగ్, ఉద్యానవన (పార్క్ లు) లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇబ్బంది అవుతున్నదన్నారు, మండుతున్న ఎండలు సమయంలో ప్రతి సంవత్సరం కూడా మానవతా దృక్పథంతో మణుగూరు ఏరియాలో కూడా ఉదయం ఆరు గంటలకే పని ప్రారంభించి మధ్యాహ్నానికి ఎండలు ముదిరే సమయానికి పని ముగించేలా పనివేళల్లో మార్పు చేస్తారని ఈ సంవత్సరం కూడా అలా సహకారాన్ని కొనసాగిస్తూ పని వేళలో మార్పు చేయాలని కోరారు. అలాగే వివిధ గనులు



డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, కోల్ ట్రాన్స్ పోర్ట్ ,ఓబి వర్కర్లకు మజ్జిగ మరియు టిఆర్ఎస్ పాకెట్లు అందజేయాలి ,ఓబి వర్కర్లకు సంబంధించి పని ప్రదేశాలలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలి, వడదెబ్బ నుండి కాపాడుకునేలా మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికసింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు కే నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, టి రామకృష్ణ, ఎం గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ఈస్టర్ పండుగ

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 05:**

అశ్వాపురం మండలంలో ఈస్టర్ పండుగను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున నుంచే ప్రార్థనా మందిరాలు విశ్వాసులతోకిటకిటలాడాయప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, ఆరాధనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండలంలోని అన్ని చర్చిలలో సంఘ కాపరులు ఏసుక్రీస్తు పునరుద్ధాన మహిమను విశ్వాసులకు వివరించారు. శిలువపై మరణించిన యేసు మూడవ రోజున మృతులలోనుండి లేచి రావడం ద్వారా మానవాళికి నిత్యజీవం, ఆశ, ప్రేమ సందేశాన్ని అందించారని ఉపదేశించారు. పాపంపై విజయం, ధర్మానికి న్యాయం కలిగే దినంగా ఈస్టర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి దేవుని కృతజ్ఞతలు తెలిపారు. కొందరు చర్చిలలో బైబిల్ వచనాలు, కీర్తనలు,



సాక్ష్యాలతో కూడిన కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లలు, యువత పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను పంచుకున్నారు. పండుగను పురస్కరించుకుని విశ్వాసులు ఒకరికి ఒకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, పేదలకు సహాయం అందించారు.

## సామాజిక సమానత్వానికి ప్రతీక బాబు జగజ్జీవన్ రామ్

**- ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 05:**

అశ్వాపురం మండల కేంద్రంలోని బాబు జగజీవన్ రామ్ కాలనీలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూ,బాబు జగజీవన్ రామ్ దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ,బాబు జగజీవన్ రామ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో సమాన హక్కుల కోసం ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో అన్యాయం, అసమానతలను తొలగించేందుకు ఆయన చూపిన దిశ ఆదర్శమని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చుంచు రామ్మూర్తి మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ దేశ రాజకీయాల్లో గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న మహానేత అని అన్నారు. ఆయన చూపినసమానత్వ భావన, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం యువతకు



మార్గదర్శకమని పేర్కొన్నారు. మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ మాట్లాడుతూ, బాబు జగజీవన్ రామ్ జీవితం మనకు మార్గదర్శకమని, సమాజ సేవలో ఆయన చూపిన నిబద్ధతను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఐక్యతతో ముందుకు సాగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు మిర్యాల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు మిరియాల బాలకృష్ణ,మురికిపూడి అశోక్, కాళ్ళ వెంకటేశ్వర్లు, చుంచు ప్రవీణ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ గుండాల చర్యలు ఖండిస్తున్నాం

**- మాజీ ఎంపిటిసి కాయం శేఖర్**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 05:**



బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, మాజి ఎంపిటిసి కాయం శేఖర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు క్యాంప్ కార్యాలయంపై దాడి చేసి అద్దాలు,ఫర్నిచర్ ధ్వంసం చేయడమే కాకుండా గోడలపై బలవంతంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అయన విమర్శించారు. అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు గుండా గ్యాంగ్‌ను తలపిస్తోందన్నారు. ప్రజాప్రతినిధుల క్యాంప్ కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు,ప్రజా సంఘాలు,మీడియాపై దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆయన అన్నారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని అయన విమర్శించారు. హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రతిపక్షాలను అణగదొక్కుతూ, మరోవైపు గూండాలతో దాడులు చేయించడం ప్రజాపాలన కాదన్నారు. "ఇందిరమ్మ రాజ్యం" పేరుతో గూండారాజ్యం అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అణచివేతలకు బిఆర్ఎస్ పార్టీ భయపడదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అయన డిమాండ్ చేశారు.

## వెంకట్ రెడ్డి అకాల మరణం ఏఐటీయూసీకి తీరనిలోటు

**– ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు సింగు నరసింహారావు**




**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 05:** అశ్వాపురం మండలం గౌతమీనగర్ కాలనీకి చెందిన ఏఐటీయూసీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు ములుగూరి వెంకట్ రెడ్డి మృతి కార్మిక వర్గానికి, ఏఐటీయూసీ కి తీరని లోటని ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు సింగు నరసింహారావు అన్నారు. వెంకటరెడ్డి మరణించిన విషయం తెలుసుకుని ఆదివారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి అరుణ పతాకం కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి జీవితం అంతా ఉద్యోగాల హక్కుల కోసం కార్మికుల కోసం అనేక పోరాటాలు చేశారని, కరోనా కష్టకాలంలో అశ్వాపురం మండలంలో విఐపిసి ఆధ్వర్యంలో 3000 కుటుంబాలకు ఆహార పదార్థాలు పంపిణీలో కీలక పాత్ర పోషించిన వారు అకాల మరణం చెందటం చాలా బాధాకరమని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి ్ర కుమారి, సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సైరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐటీయూసీ అశ్వాపురం మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐటీయూసీ మండల నాయకులు మేలాపుర సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, మల్లెబోయిన లింగయ్య, దండి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ గొప్ప సంఘసంస్కర్త

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

బాబు జగ్జీవన్ రావ్ గొప్ప సంఘసంస్కర్త అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని టీఎంహెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి మంద కుమార్ అధ్యక్షతన పట్టణంలోని 22వ వార్డు నందు 119వ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, పరిపాలన దక్షత తో దేశ ఉప ప్రధానిగా అఖండ భారతవానికి విశేష సేవలందించారన్నారు. దేశ ఉప ప్రధానిగా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని కొనియాడారు. ఆయన 40 సంవత్సరాల పైగా వివిధ శాఖలలో మంత్రిగా పనిచేశారు.



అతను భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భానోత్ రవి నాయక్, టీఎంహెచ్ డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి, రాయల శ్రీనివాస్, తాండ్ర నాగరాజు, బసిపాక రవి, సిర్ర ఉపేందర్, రామకృష్ణ, కాంతారావు, మాచర్ల విజయ్ కుమార్, కాశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు

ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రాయ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాయ్ పరిపాలన దక్షతతో అఖండ భారతవనికి విశేష సేవలు అందించారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రాయ్ దేశ ఉప ప్రధానిగా అభివృద్ధి పథంలో



నడిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఖాసీమ్, కోశాధికారి బన్సీలాల్, న్యాయవాదులు దంతాల ఆనంద్, వెంకటేశ్వర్లు, మహేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుక

టేకులపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం సులానగర్ ఆర్ సి ఎం చర్చ్ లో ఫాదర్ మార్నేని ఆర్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఫాదర్ మార్నేని ఆర్లయ్య ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ వాక్యాన్ని బోధిస్తూ నేడు ఏసుక్రీస్తు సమాధి నుంచి సజీవుడై పునరుద్దానం చెందిన దినం అని హింస ద్వేషాల మరణాన్ని ఇస్తాయని ప్రేమ క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయని నిరూపించడానికి సజీవుడైన ఏసుప్రభు



తిరిగి వచ్చాడని అన్నారు ఆలయంలో కేక్ కట్ చేసి కొవ్వొత్తులు వెలిగిస్తూ భక్తులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ సి ఎం చర్చ సభ్యులు చింతమల్ల వీరస్వామి, అంతోటి రాకేష్, చింతమల్ల రాజు, ఉండేటి సుమంత్, దామల్ల శశి, మెట్టు రాజేష్, బల్లెం థామస్, గుణమల్ల విజయరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు

## టియుసిఐ ఆధ్వర్యంలో జిఎంకి వినతి పత్రం అందజేత

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

వేసవి నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని వేళలో మార్పు చేయాలని కోరుతూ ఆదివారం జిఎం వీసం కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ వేసవి నేపథ్యం ఇల్లందు కోయగూడెం ఓసి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయనీ పారిశుధ్య కార్మికులు, రోడ్స్ క్లీనింగ్, ఉద్యానవన (పార్కు లు) లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇబ్బంది అవుతున్నదన్నారు, మండుతున్న ఎండలు సమయంలో ప్రతి సంవత్సరం కూడా మానవతా దృక్పథంతో ఇల్లందు ఏరియాలో కూడా ఉదయం ఆరు గంటలకే పని ప్రారంభించి మధ్యాహ్నానికి ఎండలు ముదిరే సమయానికి పని ముగించేలా పనివేళల్లో మార్పు చేస్తారని ఈ సంవత్సరం కూడా అలా సహకారాన్ని కొనసాగిస్తూ పని వేళలో మార్పు చేయాలని కోరారు అలాగే వివిధ గనులు



డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, కోల్ ట్రాన్స్ పోర్ట్ ,ఓబి వర్కర్లకు మజ్జిగ మరియు టిఆర్ఎస్ పాకెట్లు అందజేయాలి ,ఓబి వర్కర్లకు సంబంధించి పని ప్రదేశాలలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలి, వడదెబ్బ నుండి కాపాడుకునేలా, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రాజేష్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన కొడుకులు

**- వివాహేతర సంబంధమే కారణం**

రేగొండ ఏప్రిల్ 04 ప్రభాతవార్త:

వివాహేతర సంబంధం పెట్టుకున్న తండ్రిని కొడుకులు హత్య చేసిన సంఘటన మండలంలోని రేపాక గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుర్రే చేరాలు (55) కూలి పని చేస్తూ అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంలో తరచూ కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో హైదరాబాదులో నివాసముంటున్న మృతుని కుమారులు కుర్రె రామ్, కుర్రే లక్ష్మణ్ లు తీవ్ర ఆగ్రహంతో గ్రామానికి చేరుకుంటారు. మహిళతో ఉండడానికి గమనించి తమతో తీసుకువచ్చుకున్న గొడ్డలితో తీవ్రంగా దాడి చేసినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు. అడ్డువచ్చిన మహిళపై కూడా దాడి చేసి, మహిళ మెడలో ఉన్న



బంగారం గొలుసును లాక్కొని పరారైనట్లు తెలిపారు. గాయాల పాలైన చేరాలను 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు సిఐ కరుణాకర్ రావు తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## చలి వేంద్రం ప్రారంభం

**- ప్రజల దాహార్తి తీర్చేందుకు రాజస్థాన్ సేవా ట్రస్ట్ ముందడుగు**

ఇల్లందు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని నెహ్రూ చౌక్లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాథ్ లాహోటి, బాలాజీ రామ్ మందిర్ అధ్యక్షుడు సునీల్ తోత్ల కలిసి ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వేసవిలో ప్రజలకు చల్లని మినరల్ వాటర్ను అందించేందుకు రాజస్థాన్ సేవా ట్రస్ట్ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుండి ఇల్లందుకు వచ్చే ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఎంతోఉపయోగపడుతుందని తెలిపారు. సేవాభావంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మనోహర్ తివారి, రాజు జవద్, ముకేశ్, శర్మ, కైలాష్ కొలారియా, కైలాష్ లాహోటి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రామ్

**- ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య**

చిట్యాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏ వై ఎస్ మండల అధ్యక్షుడు కన్నె యుగేందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు హాజరై మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ లో ముఖ్య భూమిక పోషించినట్లు తెలిపారు. భారతదేశ తొలి మాజీ ఉప ప్రధానిగా పనిచేసి గొప్ప సేవలు అందించారని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినట్లు కొనియాడారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమన్యాయం జరగాలని ఉద్యమించిన గొప్ప దర్శానికుడు బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ దబ్బేట రమేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు దూడపాక సరోత్తం, 12వ వార్డు సభ్యుడు శనిగరపు మొగిలి, అంబేద్కర్ వాదులు పాముకుంట్ల చందర్ , ఆరెపల్లి నరసింహ రాములు, దబ్బేట రవి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు కోసమే ప్రజా ప్రభుత్వం..

### కొణిజర్ల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

కొణిజర్ల ఏప్రిల్ 05 ప్రభాత వార్త :

రైతుల శ్రేయస్సు కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో సాగర్



కెనాల్ సమీపంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్, స్థానిక సర్పంచ్ గూదె పుష్పవతి, తహశీల్దార్ అరుణ,అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రైతు శ్రేయస్సు కోసం నిరంతరం చిత్త శుద్ధితో పని చేస్తూ,కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సమర్థవంతంగా వినియోగించుకొని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరినారు కార్యక్రమంలో, వ్యవసాయ అధికారి బాలాజీ,పలువురు రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా

### బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

వైరా టౌన్ ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)

వైరా మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఈ సందర్భంగా



మాట్లాడుతూ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన.అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, పల్లపు కొండలు, కొమరనేని కిరణ్, షేక్ అజీజ్, షేక్ బాషా, కాకాటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ మండల సహాయ కార్యదర్శిగా

### పాసంగులపాటి వాసు నియామకం

కొణిజర్ల ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)

కొణిజర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ సహాయక కార్యదర్శిగా లాలపురం గ్రామానికి చెందిన పాసంగులపాటి వాసు యువ నాయకుడు బి ఆర్ ఎస్.



జిల్లా పార్టీ అధ్యక్షుల సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పోట్ల శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకం బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతనంగా నియమితులైన సహాయక కార్యదర్శి అంకితభావంతో కృషి చేస్తారని ఈ సందర్భంగా పోట్ల శ్రీను ఆశాభావం వ్యక్తం చేశారు.

## సామజిక న్యాయం, సమానత్వంతోనే దేశాభివృద్ధి..

### కొణిజర్ల మండలంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు...

కొణిజర్ల ఏప్రిల్ 05ప్రభాత వార్త :

సామజిక న్యాయం, సమానత్వం తోనే దేశాభివృద్ధి దిక్సూచి అని, నమ్మిన సిద్ధాంతంకోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉపరాష్ట్రపతి,బాబూ జగ్జీవన్ రామ్ నడిచిన ఆశయాల బాటలో పయనించడం ద్వారానే నిజమైన ఘన నివాళి అని పలువురు అధికారులు సూచించారు.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని



ఆదివారం నాడు మండలంలో అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో అధికారులు, సిబ్బందితో కలిసి "బాబూజీ" చిత్ర పటానికి పూలమాలలు వేసి "సమతా దివస్ " కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ నాటి బ్రిటిష్ పాలకుల వలన పాలనలో భారతదేశ ప్రజలు సామాజిక, రాజకీయ, అసమానత్వ, బానిస సంకెళ్లలో పీడింపబడ్డ రోజులను అనుభవించి చూసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ నా దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి, ప్రజలకు సామాజిక న్యాయం సమానత్వం తోనే దేశాభివృద్ధి సాధ్యమని దృఢంగా నమ్మి, స్వతంత్ర పోరా టంలోపాల్గొని, స్వాతంత్రాన్ని సాధించడంలో కీలక భూమిక పోషించా రని,అనంతరం దేశ రాజకీయ చట్ట సభల్లో ఉప ప్రధానిగా,. 30ఏళ్ళకుపైబడి క్యాబినెట్ మంత్రిగా పలు హోదాల్లో సేవలు అందించి, దళిత సామాజిక వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశాడని .. ఆయన ఆశయాల బాటలో పౌరులందరు నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరినారు. కార్యక్రమాల్లో ఆయా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు,పాల్గొని మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.

## సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

### రామ్ ఆశయాల బాటలో నడవడమేఆయనకు మనం అర్పించే నివాళి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చిప్పలపల్లి రఘుపతి

కామేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:

సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషి వలుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయ కులు చిప్పలపల్లి రఘుపతి అన్నారు.ప్ర ముఖ స్వాతంత్ర సమరయోధులు,భార త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని మండల కేంద్ర మైన కామేపల్లి లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రఘుపతి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడు తూ సామాజిక సమానత్వం కోసం ఆయ న చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. రామ్ ఆశయాల బాటలో నడవడమే ఆయనకు మనం అర్పించే నివాళి అన్నా రు.డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పలపల్లి మంగతాయి, బుట్టి నాగరాజు, బుట్టి సుధాకర్,చిప్పల పల్లి ఉమా,చిలుముల విక్కి,ఎస్సీ కాలనీ వాసులు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాల్గొన్నారు.







## ఘనంగా కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

వైరా రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా వారి కొడుకు కోడలు డాక్టర్ శ్రీనాథ్ లావణ్య వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్ధాశ్రమంలో ఆదివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రీజియన్



సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతజోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ వృద్ధులకు చేయూతనందించాలని వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన సమాజంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు వలన వృద్ధాశ్రమాలు ఏర్పడ్డాయని ఈ సందర్భంగా వారి పేర్కొన్నారు వృద్ధులను చిన్నపిల్లలతో సమానంగా చూడాలని నిరంతరం వైద్య పరీక్షలు నిర్వహించాలని పరిశుభ్రమైన పౌష్టిక ఆహారం అందించాలని విశ్వాస గృహ నిర్వాహకులకు సూచించారు అనంతరం పుట్టిన రోజు సందర్భంగా కొమిరి శెట్టి శ్రీధర్ పుష్పావతి దంప తులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వైరా 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ను ఆశ్రమం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డయాబెటిస్ చైల్డ్ క్యాన్సర్ పై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ సుగ్గలమాదవి కాటేపల్లి ఉపేందర్ రావు ఆశ్రమ నిర్వాహకులు సీతారామారావు తలారి కవిత తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ఏన్కూరు,ఏప్రిల్ 05, ప్రభాతవార్త :

కేంద్రం..రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు..భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినో త్సవ వేడుకలలో భాగంగా..ముందు రోజు మండల కేంద్రమైన ఏనుకూరులో ని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ స్వగృహం పైన కు టుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండా ఎవరి ఇంటి పై వారు..ఎగురవేయాలని పార్టీ ఇచ్చిన పిలుపులో మేరకు ఈరోజు ఆయన జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా నల్ల బోతుల రమేష్ మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ స్థా పన నుండి ఇప్పటి వరకు దేశ అభివృద్ధి..సంక్షేమం..జాతీయత పరిరక్షణలో కీ లక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు.బీజేపీ పార్టీ ఆశయాలు..సిద్ధాం తాలు ప్రతి భారతీయునికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొ న్నారు.అలాగే దేశ ప్రజల కో సం అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధాన మం త్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుం దని..ప్రపంచవేదికపై భారత్ గౌరవాన్ని మరింత పెంచిందని ఆయన



కొనియా డారు.ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని..గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపు నిచ్చారు.పార్టీ పతాకాన్ని గౌరవిస్తూ వందేమాతరం..భారత్ మాతాకీ జై అనే నినాదాలతో వాతావరణము దేశభక్తితో నిండిపోయింది.

# 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు**



**ఆళ్లపల్లి 05 ఏప్రిల్ ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పాయం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య ద్వారా చైతన్య పొందాలని హక్కుల కోసం పోరాడి ఐక్యంగా ఉండాలని సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శం సామాజిక న్యాయం సమానత్వం హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోట్లాది పీడిత ప్రజలకు దిశ నిర్దేశమని ఆయన మహానీయుడని ఆయన రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు స్వేచ్ఛను కల్పించిందని ఈ నేపథ్యంలో ఆయన ఆశయాలను మరింత బలంగా సమాజంలో గ్రామ గ్రామాన ఆయన అడుగుజాడలను ఆయన ఆశయాలను యువతకు తెలియజేయాలని నేటి పరిస్థితులలో రాజ్యాంగ విలువలు కాపాడటం ప్రతి పౌరుడు బాధ్యతగా మారిందని అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరూ గల మెత్తాలని వారన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే దేశాభివృద్ధికి బలమైన పునాది అని అన్ని వర్గాల ప్రజలు యువత కార్మికులు వివిధ శాఖల ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం వెంకట కృష్ణరాజు ఏడుల్ల రమేష్ గొగ్గల వినోద్ సాకబోయిన సురేష్ జోగా సర్వేస్ గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.




## షెడ్యూల్ కులాల యువతీ, యువకులకు, ఉపాధి అవకాశాలు...

**- దరఖాస్తులకు 8వ తేదీ ఆఖరు: ఎంపీడీవో**

సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్ కులాల కు చెందిన యువతీ యువకులకు స్వయం ఉపాధి పొందుటకు గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు యూనిట్లు పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఆదివారం పత్రికలకు తెలిపారు. రవాణా రంగం, పశుసంవర్ధక పథకం, వ్యవసాయ పథకం, శిక్షణ కార్యక్రమాలు, అనే నాలుగు పథకాలు ద్వారా ఎస్సీ కులాలకు చెందిన యువతీ యువకులు లబ్ధి పొందుటకుఈ దిగువ తెలిపిన యూనిట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు తెలిపారు. రవాణా రంగం కు సంబంధించి, ఈవి రెండు చక్రాల వాహనాలు, మొత్తం తొమ్మిది యూనిట్లు, ఒక్కొక్క యూనిటీ విలువ లక్ష రూపాయలు చొప్పున, ఈవి మూడు చక్రాల యూనిట్ లు నాలుగు, ఒక్కో యూనిట్ విలువ మూడు లక్షలు చొప్పున, లబ్ధిదారులకు అందించనున్నారు . పశుసంవర్ధక పథకం ద్వారా మొత్తం యూనిట్లు ఐదు, ఒక్కో యూనిట్ ఖరీదు రెండు లక్షల 40 వేల రూపాయలు చొప్పున, లబ్ధిదారులకు అందించనున్నారు. వ్యవసాయ పథకం, సౌర విద్యుత్ మోటార్ పంప్ సెట్, మొత్తం యూనిట్లు ఒకటే, ఒక్క యూనిటీ విలువ 7 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాలు కోసం, వేతన ఉపాధి రెండు యూనిట్లు, కాగా, ఒక్క యూనిట్ ఖర్చు రూ 40 వేలు చొప్పున, స్వయం ఉపాధి కొరకు రెండు యూనిట్లు, ఒక్కొక్క యూనిట్ ఖర్చు 15 వేలు రూపాయలు చొప్పున ప్రభుత్వం పైన తెలిపిన యూనిట్లకు లబ్ధిదారులకు అందించనున్నది. అర్హులైన అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఓ,బి, ఎం,ఎం,ఎస్, వెబ్సైట్ ద్వారా ఈనెల 8వ తేదీ నాటికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు తెలియజేస్తున్నారు. ఆన్లైన్ చేసుకున్నా దరఖాస్తులు ఈనెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండల పరిషత్ సత్తుపల్లి కార్యాలయానికి లబ్ధిదారులు సమర్పించాలని, అలా సమర్పించలేని వారు ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు అనర్హులు అవుతారని ఎంపీడీవో నాగేశ్వరరావు తెలియజేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 5:**
స్వాతంత్ర సమరయోధుడు, దళితుల అభ్యున్నతికి అవిరళ కృషి చేసిన మహనీయుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనయాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు, గాంధీనగర్ సర్పంచ్ మంగులాల్ నాయక్, రజక సంఘం నాయకులు ముదిగొండ వెంకటప్పయ్య, కొమ్మినేని నాగేశ్వరరావు, మాగంటి రామారావు, సూరయ్య, ఉప సర్పంచ్ కొర్రా రవీందర్, దారావత్ లాలు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దిబ్బందుల సాయికుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కాకటి కృష్ణ, మంద బాబు, ఇసన్నపల్లి నాగరాజు, సృజన్, వెంకట్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే**




**పెనుబల్లి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని, వీఎం బంజర్ గ్రామంలో గల సప్తపది ఫంక్షన్ హాల్లో 98 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదని కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తూ మూడు నెలల లోపే ప్రభుత్వం తల్లిదండ్రులకు అందిస్తుందని తెలిపారు. వైద్య ఖర్చు నిమిత్తం పేదవానికి ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సకాలంలో అందిస్తుందని అన్నారు. అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ప్రతి కుటుంబం మూడుకు పైన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం, ఇంటర్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, పార్టీకి అండగా నిలబడాలని ఆమె కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరభద్ర నాయక్, ఎంపీడీవో అన్నపూర్ణ, మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఉప చైర్మన్ రాజ బోయిన కోటేశ్వరావు, మాచినేని రాజబాబు, భూక్యా ప్రసాద్, భానోతు పాప తదితరులు పాల్గొన్నారు.

## బీరవల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



**కల్లూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :**
ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాతృమూర్తి బీరవల్లి పుల్లమ్మ జ్ఞాపకార్ధంగా ఆదివారం తమ స్వగ్రామమైన యర్రబోయినపల్లి గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 13 ఏళ్ల క్రితం మరణించిన తమ మాతృమూర్తి బీరవల్లి పుల్లమ్మ జ్ఞాపకార్ధంగా ప్రతి ఏటా సుమారు 500 మందికి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భౌతికంగా దూరమైనప్పటికీ ఆత్మీయంగా మరువకూడదనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.తల్లి జ్ఞాపకార్ధమే కాకుండ గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన ఆదుకోవడంలో బీరవల్లి బ్రదర్స్ ముందుంటారని గతంలో చేసిన పలు కార్యక్రమాలను ప్రజలు, మహిళలు గుర్తు చేసుకున్నారు. ప్రజల కష్టనష్టాలను తెలుసుకొని పని చేస్తున్న బీరవల్లి బ్రదర్స్ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏడి ఈ స్టోర్ మేనేజర్ తంబాల కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బీరవెల్లి వెంకట నారాయణ, షాతులూరి ఐజక్, మేక శ్రీరాములు, మేక భద్రాచలం, తాళ్ల నరసింహారావు, బీరవల్లి కృష్ణయ్య, బీరవల్లి మోహన్ రావు, బీరవల్లి నారాయణ కటుకూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-40 మందికి వైద్య పరీక్షలు: డాక్టర్ లావణ్య**

**చిట్యాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ ఆవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి పొరలు ఉన్న 15 మందిని శస్త్ర చికిత్సల కోసం రిఫర్ చేసినట్లు డాక్టర్ లావణ్య తెలిపారు. గ్రామస్తులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తౌటం లక్షి ్మ అంతయ్య అన్నారు. శిబిరంలో వార్డు సభ్యుడు తౌటం నవీన్, మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**కల్లూరు, ఏప్రిల్ 05,ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు పెద్ద కోరుకొండి విచారణల పరిధిలో కతోలిక క్రైస్తవులు పండుగను ఘనంగా శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువులు వినయ్ కుమార్ రెడ్డి సురేష్ జోషి లు బోధిస్తూ క్రీస్తు ప్రభువు మరణించిన మూడో రోజున ఆయన మరణమును జయించి ఉత్తముడు అయినాడని, ఈ సంఘటన మరణించిన ప్రతివారికి నిత్యజీవము కలదు అను సత్యమునకు బలము చేకూర్తుంది. క్రీస్తు ప్రభువు పరలోక భూలోకమునకు రాజు అని తేటతెల్లమ్ చేస్తుంది అని బోధించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు తోపాటు కతోలిక క్రైస్తవులు, కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు , చిన్న కోరుకొండి, వెంకటాపురం, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి





## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ, తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారని, అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం జీవితం ద్వారా చెప్పడం కంటే, చేతల ద్వారానే సందేశం ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతి గా విశిష్ట సేవలు అందించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పని చేయాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అంబెద్కర్ భవన్ లో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, తెచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. వారు చూపిన మార్గంలో నడిచి, వారి ఆశయ సాధన కు కృషిచేయడమే, వారికిచ్చే నివాళి అని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్సి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు కామా ప్రభాకర్, మారేపల్లి వెంకట నారాయణ, అధ్యక్షులు పేర్ల మధు, సంతేటి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు జమ్మి వీరబాయి, పడిశాల వెంకన్న, లింగాల రవికుమార్, బచ్చలికూర వెంకటేశ్వర్లు, దాస్ మహరాజ్, తూరుగంటి రాజయ్య, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ మేసా ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కట్టా శేఖర్, షేక్ రంజాన్, వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్...

కొత్తగూడెం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



జిల్లాలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఉన్నత స్థాయికి ఎదగాలంటే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలకు మంత్రిగా సేవలందించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతంగా పనిచేసి ప్రజాసేవకు అంకితభావంతో నిలిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వివక్ష లేకుండా సమానత్వంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణు గోపాల్, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు సాబీర్ పాషా, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. శ్రీలత, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి శ్రీనివాస్, కోకన్వీనర్లు చదలవాడ సూరి, కూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు, మద్దెల సూరి తదితరులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి

### విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి

### పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 5 ప్రభాత వార్త

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌలిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్ల ను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం ఆదివారం విద్యార్థులకు అందించుటకు వండుతున్న ఆహారాన్ని బగారా రైస్, మటన్ కూరను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా ఇంకుడుగుంతను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ స్థలంను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇప్పటి వరకు వ్రాసిన పరీక్షల వివరాలను అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని, చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు తేవాలని, మరో రెండు ఎగ్జామ్స్ ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, ఉన్న మరో రెండు పరీక్షలకు ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పరీక్షలు నెల రోజుల పాటు నిర్వహిస్తున్నారని, పరీక్షల మధ్య ఎక్కువ రోజుల సమయం రావడం వలన విద్యార్థులకు మంచి వెసులుబాటు కల్గిందని అన్నారు. విద్యార్దుల కెరీర్‌లో పదవతరగతి, ఇంటర్ ముఖ్యమైన దశలని, ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, గొప్ప స్థాయికి చేరుకోవాలని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, కొన్ని సందర్భాలలో విఫలం అయిన మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ అనుకున్న రంగాలలో మంచి స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే, ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మంచి నిద్ర ఉండాలని, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి , జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం అర్బన్ మండల ఎంఈఓ శైలజ లక్ష్మీ త్రి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.